క్లుప్తంగా

నేడు గ్రామాల్లో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పర్యటన



చల్లచింతలపూడిలో ప్రారంభోత్సవానికి సిద్ధమైన గ్రామ సచివాలయం

దెందులూరు : మండలం పరిధిలోని మూడు గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు, రామారావుగూడెం గ్రామ సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, చల్లచింతలపూడి సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సోమవారం సాయంత్రం 3 గంటలకు అప్పారావుపాలెంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారన్నారు. సాయంత్రం 4 గంటలకు రామారావుగూడెంలో నూతనంగా నిర్మించిన సీసీ డ్రెయిన్లు, సీసీ రోడ్లు ప్రారంభిస్తారన్నారు. 4.30 గంటలకు చల్లచింతలపూడి గ్రామంలో సచివాలయ ప్రారంభం, పాదయాత్ర నిర్వహిస్తారని వివరించారు. వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొనాలని కోరారు.

హెల్మెట్ ధరించాలి

పెదపాడు: హెల్మెట్ ధరించకపోవడం వల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని పెదపాడు ఎస్సై శుభశేఖర్ తెలిపారు. పెదపాడు మండలంలోని కలపర్రు టోల్‌గేట్ వద్ద పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు ప్రమాదాల సమయంలో ఎక్కువగా తలకు గాయాలై మృత్యువాత పడుతున్నారని చెప్పారు. తలకు హెల్మెట్ ధరించడం వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురైనా ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని చెప్పారు. తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసు సిబ్బంది సూచించారు.

ఘనంగా మరియమాత వార్షికోత్సవం



చర్చి అభివృద్ధికి విరాళం అందిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

ఏలూరు రూరల్: మండలంలోని చాటపర్రులో మరియమాత ప్రార్థన మందిరం 21వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ప్రార్థన మందిరంలో మరియమాతను దర్శించుకున్నారు. క్రైస్తవ సంఘీయులు ఆనందంగా జీవించాలని, అభివృద్ధి బాట పట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా చర్చి అభివృద్ధి కోసం రూ.50 వేలను నిర్వాహకులకు అందజేశారు. సర్పంచ్ గుడిపూడి రఘు, సంఘ పెద్దల పరివేక్షణలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్, డైరక్టర్ మండల కొండలరావు, ఘంటా ప్రసాద్, తేరా ఆనంద్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో దాతల సహకారం కీలకం

పెదవేగి : గ్రామాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో కీలకమని జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ , ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం కవ్వకుంటలో ఆదివారం మోండలీజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాడ్‌బరీ సంస్థ రూ.23 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని స్థల దాత పానుగంటి నరేష్, క్యాడ్‌బరీ సంస్థ మేనేజర్ రాజేష్ రామచంద్రన్ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరితో కలిసి ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి లక్ష్మీపురం గ్రామానికి చెందిన పానుగంటి గోపాలరావు, కుమారుడు రాఘవరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు నరేష్ అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణానికి 3 సెంట్ల స్థలాన్ని దానం చేయడం అభినందనీయమన్నారు. ఆ స్థలంలో క్యాడ్‌బరీ సంస్థ అంగన్‌వాడీ కేంద్రాన్ని రూ.23 లక్షలతో నిర్మించడం అభినందనీయమన్నారు. దాతలను జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు దుశ్శాలువాతో సత్కరించారు. ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గప్రసాద్, జెడ్పీ వైస్‌చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య, సర్పంచ్ మద్దాల వాణి, సీడీపీఓ విజయలక్ష్మీ, క్యాడ్‌బరీ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ ఎ రవీంద్రరావు, కోఆర్డినేటర్ చల్లూరి బాబు, అయాన్‌బాబు పాల్గొన్నారు.

నీతి కథలు నైతికతను పెంపొందిస్తాయి

భీమడోలు: నీతి కథలు విద్యార్థుల్లో నైతికతను పెంపొందిస్తాయని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ అన్నారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. గ్రంథపాలకులు కె.శ్రీనివాస్, డీఎస్‌బీ అమర్‌నాథ్, జి.నాగమణి , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా ‘రైతు భరోసా కేంద్రాలు’

- రైతు ముంగిటకే పారదర్శకమైన, నాణ్యమైన సేవలు
- సమగ్ర కేంద్రాలుగా వేగంగా అభివృద్ధి
- అందిస్తున్న సేవలపై నీతి ఆయోగ్ ప్రశంసలు



భీమడోలులో నిర్మించిన ఆధునిక రైతు భరోసా కేంద్రం

ఇదీ కదా.. అభివృద్ధి

భీమడోలు: వ్యవసాయాన్ని బలోపేతం చేసి అన్నదాతకు అండగా ఉండాలన్న ధ్యేయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మదిలో పురుడుపోసుకున్న మానసపుత్రిక రైతు భరోసా కేంద్రాలు అనతికాలంలోనే అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి. ఆర్‌బీకేల ద్వారా రైతాంగానికి అందుతున్న సేవలపై నీతి ఆయోగ్ ప్రశంసలు అందించింది. ఇదే తరహా విధానాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఏర్పాటుకు అన్వేషించాలని సిఫార్సు చేసింది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2020 మే 30న ప్రారంభించిన ఈ ఆర్‌బీకేలు సమగ్ర కేంద్రాలుగా వేగంగా అభివృద్ధి చెందాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దూరదృష్టితో నెలకొల్పిన ఈ కేంద్రాలు సత్ఫలితాలిస్తున్నాయి. దళారీ వ్యవస్థకు చెక్ పెట్టి రైతులకు పారదర్శకమైన, నాణ్యమైన సేవలను వారి ముంగిటకే తెచ్చి రైతు సాధికారతకు ఆర్‌బీకేలు దోహదం చేస్తున్నాయి. వ్యవసాయ శాఖ సేవలతో పాటు ఉద్యానవన శాఖ, ఏపీఎంఐపీ, పశుసంవర్థక, మత్స్యశాఖ, పట్టు పరిశ్రమ, మార్కెటింగ్ తదితర సేవలన్నీ రైతుల చెంతకు చేరుతున్నాయి. ఒకొక్క కేంద్రాన్ని రూ.23.94 లక్షలతో నిర్మించారు. నియోజకవర్గంలోని భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు, గణపవరం మండలాల్లోని 76 రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సేవలందుకుంటున్నారు.

విత్తు నుంచి విక్రయం వరకు రైతులకు భరోసా

వ్యవసాయంలో పెట్టుబడి వ్యయాన్ని గణనీయంగా తగ్గించి ఉత్పాదకతను పెంచడం, విత్తు నుంచి పండించిన పంటను మద్దతు ధరకు అమ్ముకునే వరకు ఆర్బీకేలు రైతులకు అండగా నిలుస్తున్నాయి. ఆర్‌బీకేల్లో వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించిన 50 పుస్తకాలతో మినీ లైబ్రరీలను ఏర్పాటు చేసారు. డిజిటల్ కియోస్క్ ద్వారా అవసరమైన ఎరువులు, పురుగు మందులను రైతులు ఆర్డర్ పెట్టుకుంటున్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండల్లోని అధికారులు, ఎరువులు, విత్తనాల విక్రయదారులు, రైతు భరోసా కేంద్రాల ద్వారా వచ్చిన ఎరువులకు సంబంధించిన పరీక్షలు 253, విత్తనాలకు సంబంధించిన పరీక్షలు 430 చేసారు.

- ఉంగుటూరు నియోజకవర్గంలో రైతులకు రూ.167 కోట్ల లబ్ధి
- రైతు భరోసా నిధులు రూ.75.80 కోట్లు
- ఉచిత పంట బీమా నిధులు రూ.82.13 కోట్లు
- ఇన్‌పుట్ సబ్సిడీ రూ.6.56 కోట్లు
- సున్నా వడ్డీ పథకం ద్వారా రూ.2.58 కోట్లు
- ఆర్‌బీకేల నిర్మాణానికి రూ.18.20 కోట్లు



కియోస్క్ యంత్రంలో ఎరువులను బుక్ చేస్తున్న రైతు



ఆర్‌బీకే వద్ద రైతులకు ఎరువులను అందిస్తున్న వీఏఏ రూప



భూసార పరీక్షల్లో భాగంగా మట్టిని సేకరిస్తున్న వీఏఏ రామలక్ష్మి

పథకాలు- లబ్ధిదారులు (భీమడోలు మండలం)

పథకం	లబ్ధిదారులు	అందిన లబ్ధి
వైఎస్సార్ రైతు భరోసా	4,113	రూ.17,99 కోట్లు
ఉచిత పంటల బీమా	545	రూ.63.75లక్షలు
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	1039	రూ.64.51లక్షలు
సున్నా వడ్డీ పంట రుణాలు	2299	రూ.69.97లక్షలు

ఉంగుటూరు మండలం

పథకం	లబ్ధిదారులు	అందిన లబ్ధి
వైఎస్సార్ రైతు భరోసా	6649	25.64కోట్లు
ఉచిత పంటల బీమా	1238	1.75కోట్లు
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	953	92.73లక్షలు
సున్నా వడ్డీ పంట రుణాలు	1449	32.60లక్షలు

నిడమర్రు మండలం

పథకం	లబ్ధిదారులు	అందిన లబ్ధి
వైఎస్సార్ రైతు భరోసా	3,466	రూ.4.68కోట్లు
ఉచిత పంటల బీమా	2,035	రూ.5.04కోట్లు
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	1,031	రూ.1.09కోట్లు
సున్నా వడ్డీ పంట రుణాలు	1,378	రూ.21.98లక్షలు

గణపవరం మండలం

పథకం	లబ్ధిదారులు	అందిన లబ్ధి
వైఎస్సార్ రైతు భరోసా	6,529	రూ.27.49 కోట్లు
ఉచిత పంటల బీమా	4,397	రూ.11.59 కోట్లు
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	4,266	రూ.3.98 కోట్లు
సున్నా వడ్డీ పంట రుణాలు	3,456	రూ.1.33 కోట్లు

ఉంగుటూరు నియోజకవర్గంలోని రైతు భరోసా కేంద్రాలు

మండలం	ఆర్‌బీకేల సంఖ్య	నిర్మాణం ఖర్చు	సాగు విస్తీర్ణం (ఎకరాలు)
భీమడోలు	17	4.07 కోట్లు	13,160
ఉంగుటూరు	25	5.99 కోట్లు	24,953
నిడమర్రు	14	3.35 కోట్లు	6,369
గణపవరం	20	4.79 కోట్లు	11,696

జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాను



కౌలు రైతులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం. 8 ఎకరాల భూమిని కౌలుకు సాగు చేస్తున్నాను. ఏటా రైతు భరోసా పథకంలో రూ.13,500 ప్రభుత్వం నా వ్యక్తిగత ఖాతాకు జమ చేస్తోంది. ఆధునిక యంత్ర పరికరాల పథకంలో మా గ్రూపుకు ప్రభుత్వం రూ.7.5లక్షల విలువ గల ట్రాక్టర్‌ను అందజేసింది. ప్రభుత్వం రూ.2.8 లక్షల సబ్సిడీ ఇచ్చింది. జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాను.

– కూరపాటి నరేష్, కౌలు రైతు, సచివాలయం 2, పూళ్ల

రైతు ముంగిటకే సేవలు



రైతు భరోసా కేంద్రాల ప్రభుత్వం రైతులకు నేరుగా సేవలందిస్తోంది. నియోజకవర్గంలోని 76 ఆర్‌బీకేల ద్వారా గ్రామ సహాయకులు వ్యవసాయం, అనుబంధ శాఖలకు చెందిన సేవలను అందిస్తున్నారు. సబ్సిడీతో పాటు నాన్ సబ్సిడీ విత్తనాలు అందిస్తున్నాం. రైతులకు ఆధునిక యంత్రాలను అందుబాటులోకి తెచ్చాం. దీనితో వల్ల రైతులు ఆర్థిక ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు.

– డాక్టర్ పి.ఉషారాజకుమారి, ఏడీఏ, భీమడోలు

వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ప్రభుత్వం



రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోంది. ఈ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని పండుగ చేసిన మహోన్నత వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి. అర్హతే ప్రమాణికంగా ప్రతి రైతు ఖాతాల్లో పథకాల లబ్ధిని జమ చేశాం. ఉంగుటూరు నియోజకవర్గంలోని అన్నదాతలకు పలు పథకాల ద్వారా రూ.167కోట్ల నగదు వారి వ్యక్తిగత ఖాతాలకు డీబీటీ విధానంలో నేరుగా జమ అయ్యాయి.

– పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్యే, ఉంగుటూరు

యువత సమాజ సేవలో పాల్గొనాలి



వాకర్స్ క్లబ్ సభ్యుల పాదయాత్ర ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నేత పుప్పాల చినబాబు

గణపవరం: యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వైఎస్సార్ సీపీ గణపవరం మండల బాధ్యుడు, ఎమ్మెల్యే వాసుబాబు సోదరుడు పుప్పాల చినబాబు అన్నారు. గణపవరం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువతలో చైతన్యం పేరిట నిర్వహించిన పాదయాత్రను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. గణపవరం ఎస్సై వెంకటేశ్వరరావు, వాకర్స్ క్లబ్ సభ్యులు సంకు కొండలరావు నాయుడు, తన్నీడి వాసు, కేవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చదువుల విప్లవానికి నాంది పలికిన సీఎం వైఎస్ జగన్



భీమడోలులో మానవత భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చదువుల విప్లవానికి నాంది పలికిందని, రాష్ట్రంలో ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానాలు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలు గ్రామ పంచాయతీ కేటాయించిన స్థలంలో మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, దాతల ఆర్థిక సహకారం రూ.30 లక్షలతో సుందరంగా నిర్మించిన మానవత మండల భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు ఎస్.రామచంద్రారెడ్డితో కలిసి ఆయన జెండాను ఆవిష్కరించారు. 2023–24 జిల్లా, రీజియన్ డైరెక్టరీలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి మండల అధ్యక్షుడు వట్టి సుగుణాకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసుబాబు మాట్లాడుతూ శాంతిరథాలను ఏర్పాటు చేసి పేదలకు సేవలందిస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కృషిని ప్రశంసించారు. మండలంలో 15 ఏళ్లుగా మానవత సేవలందిస్తున్నప్పటికీ ఇప్పటి వరకు శాశ్వత భవనం లేదని, నా హయాంలో వారి విజ్ఞప్తి మేరకు సర్పంచ్ పాము సునీత స్థలం కేటాయించడం, అనతికాలంలో భవనాన్ని నిర్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 శాఖల ద్వారా ఉత్తమ సమాజ స్థాపనకు మానవతా వాదులంతా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.రామచంద్రారెడ్డితో జిల్లా ప్రతినిధులు మొమెంటో అందించి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. భవన నిర్మాణానికి కృషి చేసిన సభ్యులు, దాతలు, ప్రజా ప్రతినిధులను సన్మానించారు. మండల కన్వీనర్ పంచకర్ల సత్యనారాయణను ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సత్కరించారు. సర్పంచ్ పాము సునీత, ఎంపీపీ కె.రామయ్య, జెడ్పీటీసీ కనమాల రామయ్య, పోలసానిపల్లి సర్పంచ్ షేక్ రహీమాబేగం, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు తాడేపల్లి మోహనరావు, శాంతిరథాల కమిటీ చైర్మన్ అప్పక రాంబాబు, జిల్లా మాజీ అధ్యక్షుడు రామిశెట్టి గంగాధరరావు, విద్యానిధి చైర్మన్ అలపాటి నాగేశ్వరరావు, మండల చైర్మన్ గుల్ల నూకరాజు, జిల్లా, రీజియన్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం కోసం రెండు చుక్కలు



దెందులూరు: చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న తొత్తడి వేదకుమారి



ఉంగుటూరు: కైకరంలో పల్స్ పోలియోను ప్రారంభించిన జెడ్పీటీసీ జయలక్ష్మి

పెదపాడు: పోలియో రహిత సమాజం కోసం 5 ఏళ్లలోపు వయస్సు ఉన్న పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని వేస్తున్న జెడ్పీ చైర్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు తెలిపారు. ఆదివారం పెదపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద ఆమె పిల్లలకు పోలియో చుక్కలు వేసారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలకు పోలియో వ్యాధి సోకకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పిల్లలకు వ్యాక్సిన్ అందిస్తున్నట్టు చెప్పారు. తప్పకుండా చిన్నారులకు సమీపంలోని పోలియో చుక్కల కేంద్రంలో అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారి, పెదపాడు వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, ఎంపీడీవో జే తేజరతన్, ఈఓఆర్డీ సూర్యకుమార్, డాక్టరు పాల్ పాల్గొన్నారు.

97.02 శాతం పల్స్‌పోలియో నమోదు

పెదవేగి: పోలియో చుక్కలు చిన్నారి జీవితానికి రక్షణగా నిలుస్తాయని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలోని నడిపల్లి గ్రామ హెల్త్ క్లీనిక్‌లో చిన్నారులకు ఎమ్మెల్యే కొఠారు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీహెచ్‌సీ పరిధిలో 97.02 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్టు వైద్యులు తెలిపారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు, వలంటీర్లు పల్స్‌పోలియో బూత్‌లలో చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. నడిపల్లిలో పీహెచ్‌సీ వైద్యులు పి పూర్ణిమ మాట్లాడుతూ మిగిలిన చిన్నారులకు సోమ, మంగళవారాల్లో పోలియో చుక్కలు వేస్తామన్నారు.

బువ్వనపల్లిలో చిన్నారులకు పోలియో చుక్కలు

నిడమర్రు: పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఆదివారం బువ్వనపల్లి యూపీ స్కూల్లో పోలియో చుక్కల కేంద్రాన్ని ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. మండలంలో 16 గ్రామాల్లో ఆదివారం 98శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్టు వైద్యాధికారి డాక్టర్ భాగ్యశ్రీ తెలిపారు.

పోలియో చుక్కలు జీవితానికి రక్ష

గణపవరం: పోలియో చుక్కలు చిన్నారి జీవితానికి రక్షణనిస్తుందని రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి అన్నారు. ఆదివారం గణపవరం పీహెచ్‌సీలో పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.వైద్యాధికారులు సంతోష్, కిరణ్మయి, సీహెచ్‌వో జాలాది విల్సన్ పాల్గొన్నారు. అర్ధవరం సచివాలయం వద్ద ఎంపీపీ అర్ధవరం రాము, ముగ్గళ్ళ సచివాలయం వద్ద జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించి, పిల్లలకు పోలియో మందు వేశారు. గణపవరం–1 సచివాలయం వద్ద సర్పంచ్ మూర అలంకారం పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు.

వలస కార్మికుల పిల్లలకు పోలియో చుక్కలు

పిప్పర పీహెచ్‌సీ పరిధిలోని ఇటుకల బట్టీలు, కొబ్బరి ఒలుపు, చేపల చెరువుల వద్ద నివాసాలు ఉంటున్న వలస కార్మికుల పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. వైద్యాధికారిణి కె.ప్రియాంక, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఆరోగ్య సహాయకుడు నామాలరాజు తదితరులు గ్రామాల్లో తిరిగి వలస కార్మికుల పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. సరిపల్లెలో మండల సర్పంచ్‌ల ఛాంబర్ చైర్మన్ చనుమూరి లక్ష్మీభవాని, కొమ్మరలో సర్పంచ్ కురెళ్ల వెంకటరత్నం, జల్లికాకినాడలో సర్పంచ్ బాతు నాగేశ్వరరావు, పిప్పరలో సర్పంచ్ కాకరబేబి, కొందేపాడు సర్పంచ్ శీతాలం వీరలక్ష్మి, వల్లూరులో సర్పంచ్ ముచ్చర్లవేణు, ఎ.గోపవరంలో సర్పంచ్ పాతంశెట్టి పద్మ పాల్గొన్నారు.

గ్రామగ్రామాన పల్స్‌పోలియో

దెందులూరు : పోలియో రహిత సమాజానికి వైద్యశాఖ సిబ్బందితో పాటు ప్రతి ఒక్కరూ తమ సహాయసహకారాలు అందించాలని విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి అన్నారు. ఆదివారం దెందులూరులో తొత్తడి వేదకుమారి, జోగన్నపాలెంలో ఎంపీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, శ్రీరామవరంలో మండల పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి నాని, గ్రామంలో సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. పల్స్‌పోలియో విధి నిర్వహణలో భాగంగా దెందులూరు నర్సింగ్ కళాశాల విద్యార్థినులు దెందులూరు బస్టాండ్ సెంటర్, గ్రంథాలయం, ఇతర ప్రాంతాల్లో స్వచ్ఛందంగా విధులు నిర్వహించారు. వైద్యశాఖ సిబ్బందికి నర్సింగ్ విద్యార్థులు సహకరించారు.

పిల్లలను పోలియో బారినుంచి రక్షించండి

ఉంగుటూరు: పోలియో చుక్కలు వేయించి పోలియో బారి నుంచి పిల్లలను రక్షించుకోవాలని ఉంగుటూరు జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని కైకరం తోట బడిలో ఆమె ప్రారంభించారు. ఉంగుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, సర్పంచి బండారు సింధు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. నారాయణపురం సచివాలయంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, మండల అధ్యక్షుడు మరడ మంగరావు పల్స్ పోలియోను ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి వర్మ, మెడికల్ ఆఫీసర్లు పి. మానస, ఇ.సాయిలు పర్యవేక్షించారు. చేబ్రోలు పీహెచ్‌సీలో డాక్టర్లు వర్మ, శ్రావణరెడ్డి పర్యవేక్షించారు.

పోలియో రహిత సమాజాన్ని స్థాపించేందుకు కృషి చేయాలి

భీమడోలు: పోలియోరహిత సమాజాన్ని స్థాపించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతలు అన్నారు. గుండుగొలను, పూళ్ల పీహెచ్‌సీ పరిధిలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు చేసారు. భీమడోలులోని వేర్వేరు చోట్ల వారు కేంద్రాలను ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. గుండుగొలను పీహెచ్‌ పరిధిలోని 97శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్టు వైద్యాధికారిణి కె.శ్రీలక్ష్మీ తెలిపారు. పూళ్ల పీహెచ్‌సీ పరిధిలో 98.9శాతం మందికి పోలియో చుక్కలు వేసినట్టు వైద్యాధికారిణి కల్యాణీ మహేశ్వరి తెలిపారు. మిగిలిన చిన్నారులకు సోమ, మంగళవారంల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తామని వైద్యాధికారులు పేర్కొన్నారు. ఆగడాలలంకలో ఎంపీపీ కనమాల రామయ్య, సూరప్పగూడెంలో ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, పూళ్లలో సర్పంచ్ దాయం సుజాత, పోలసానిపల్లిలో సర్పంచ్ షేక్ రహీమాబేగం, ఎంపీటీసీ అంబటి దేవి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమాల్లో వైద్యులు జాహ్నవి, అరుణజ్యోతి, ఎంపీటీసీ ఆల్తి గోపి, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, ఎంపీహెచ్‌ఈవో కిషోర్, హెచ్‌ఈ మల్లేశ్వరి, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, డ్వాక్రా సంఘాల మహిళలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు



వెంకటకృష్ణాపురంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు గోపి

ఉంగుటూరు: పేదలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హతే ప్రామాణికంగా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు గోపి అన్నారు. ఆయన ఆదివారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని కైకరం శివారు వెంకటకృష్ణాపురంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పుప్పాల గోపి మాట్లాడుతూ జగనన్నకు ఘన విజయం అందించి మరలా ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఉంగుటూరు నియోజవర్గం ఎమ్మెల్యేగా వాసుబాబును గెలిపించాలని కోరారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆయన ప్రచారం చేశారు. జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మీశ్రీనివాస్, నాయకులు ఎలిశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు పంతులు వెంకన్న బాబు, పార్టీ సచివాలయ కన్వీనర్ అనిల్‌కుమార్, నాయకులు సంపతి గణేష్ కుమార్, బలే ఏడుకొండలు, బలే పోతురాజు, సైదు పోతురాజు, బలేరామయ్య, జయమంగళం వెంకటచలం, గణేదేవదానం, కె.నాగరాజు, కేవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.